ప్రజాశక్తి

శనివారం 6 సెప్టెంబర్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే

విద్యతోనే అసమానతలు అంతం

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతలను విద్యతోనే అంతం చేయగలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో గురుపూజోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 33 మంది ఉపాధ్యాయులను పురస్కారాలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన నత్యాలు ఎంతగానో ఆలరించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ కలెక్టర్ మాట్లాడతూ నైపుణ్యం, విద్యా వంతులైన ఉపాధ్యాయులు ఉండడంతోనే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. విద్య ▶ 2లో

ఉద్యోగ, కార్మిక విశాల ఉద్యమాలతోనే ..

సమస్యలకు పరిష్కారం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఉద్యోగ్య, కార్మిక ఐక్యతతో విశాల ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు తెలిపారు. స్థానిక ఎన్‌బిజి భవనంలో సిఐటియు ఒంగోలు నగర 13వ మహాసభలు శుక్రవారం ప్రారంభించారు. సిఐటియు ఒంగోలు నగర ఉపాధ్యక్షుడు దామా శ్రీనివాసులు జెండా ఆవిష్కరణతో మహాసభలను ప్రారంభించారు. సిహెచ్.రాంబాబు, జి. రమేష్, యు. రత్నకుమారి అధ్యక్షతన నిర్వహించిన మహాసభల్లో కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు ఐక్య పోరాటం నినాదంతో దేశంలో ప్రతి సమరశీల ఉద్యమంలో అగ్రభాగాన నిలుస్తుందని గుర్తుచేశారు. 1974లో రైల్వే కార్మికుల చారిత్రక పోరాటం నుంచి నేటికీ కొనసాగుతున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమం వరకూ అనేక పోరాటాలకు సిఐటియు ప్రధాన శక్తిగా నిలిచిందన్నారు. 1975లో విధించిన ఎమర్జెన్సీ సమయంలో కూడా దేశంలో ఎదిరించిన ఏకైక ట్రేడ్ యూనియన్‌గా సిఐటియు చరిత్ర సృష్టించిందన్నారు. అప్పట్లో కార్మిక హక్కులను రక్షించడంలో ఇతర సంఘాలు వెనుకడుగు వేయగా సిఐటియు మాత్రం నిరంకుశ పాలనకు భజన చేయలేదని ఆయన వివరించారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు ఎమర్జెన్సీని మించి కార్మిక వర్గంపై దాడి చేస్తున్నాయన్నది వాస్తవ ▶ 2లో



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు

బీచ్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించాలి

▶ 8లో

బర్లీ పొగాకు రైతులకు నగదు చెల్లించాలి

▶ 4లో

చీరాలలో 11 కిలోల గంజాయి స్వాధీనం

▶ 3లో



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి

ఎరువుల కొరత లేకుండా చూడాలి

- 9న ఆర్‌డిఒలకు వినతి
- ఆరోగ్య, మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలి
- వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రైతుల పట్ల కూటమి ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని, కనీసం తగినంత యూరియా సరఫరా చేయడంలో సైతం విఫలమైందని వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైపర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబుతో కలసి బూచేపల్లి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా, ఎరువుల కోసం రైతులు నెలల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్లేందుకు వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌డిఒలకు వినతిపత్రాలు ఇచ్చే ▶ 2లో

ఉద్యోగ, కార్మిక విశాల ఉద్యమాలతోనే... సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

మన్నారు. 1991 నుంచి కేంద్రం సరళీకరణ విధానాలు అమలు చేస్తూ పెట్టుబడిదారీ దారులకే పెద్దపీట వేస్తుందన్నారు. భారీ పరిశ్రమలు, భూములు, గనులు, సముద్ర తీరం అన్నింటినీ కార్పొరేట్‌లకు తాకట్టుపెడుతున్నారని విమర్శించారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో మిత్రపక్ష ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్నట్లు ఆరోపించారు. హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలలో చీలికలు తెచ్చి పాలన సాగిస్తోందని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తెచ్చిన కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్మిక వ్యతిరేక వైఖరి అవలం బిస్తుందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మిడ్ డే మీల్స్, పట్టణ ఆర్‌పిలు లాంటి స్కీం వర్కర్స్‌కు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, కె. శ్రీనివాసరావు, జివి. సుజాత, కోశాధికారి ఎండి. యాసిన్, నగర నాయకులు కెవి. సుబ్బమ్మ, టి. విజయమ్మ, జి. నరసింహా, వెంకట్రావు, హరిబాబు, జగన్, బివి. రావు అన్ని రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యతోనే అసమానతలు అంతం

(మొదటిపేజీ తరువాయి)

జీవన స్థాయిని మార్చేస్తుందన్నారు. వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలతో విద్యారంగం అభివద్ధికి ప్రభుత్వం విశేషంగా కషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయ వత్తి నుంచి భారత రాష్ట్రపతిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యారంగం అభివద్ధికి కషి చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాణ సభలోనూ ఉపాధ్యాయుడైన రాధాకష్ణన్ రాష్ట్రపతి హోదాలో ఉండి ఆమోదించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి ఉపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు. బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రుల కంటే అహర్నిశలు కషి చేసే వ్యక్తులే ఉపాధ్యాయులన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని చూసి వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు ప్రయోజకులను చేసే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. వినూత్నమైన ఆలోచనలతో విద్యాబుద్ధులు అందించి దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయు లేనన్నారు. రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకష్ణన్ ఉపాధ్యాయ వత్తికి వన్నెతెచ్చారని, ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత,ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , డిఇఒ పురుషోత్తం, సమగ్ర శిక్ష అభియాన్ ఎపిసి నాగిరెడ్డి, ఆర్‌డిఒ పి. గ్లోరియా, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకం విజయవంతం: ఎమ్మెల్యే బీఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి స్త్రీ శక్తి పథకం రాష్ట్రంలో విజయవంతం అయిందని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ అన్నారు. ఒంగోలు ఆర్టీసీ డిపోలో ఒంగోలు నుంచి ఏలూరివారిపాలెం గ్రామానికి వెళ్లే ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే విజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం జెండా ఊపి ప్రారంభించి అదే బస్సులో ఆయన ప్రయాణం చేశారు. మొదట ఒంగోలు ఆర్టీసీ డిపోలో టిడిపి నాయకులు, మహిళలు ఈ కార్యక్రమానికి విశేషంగా హాజరయ్యారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్‌తో పాటు, జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి సత్యనారాయణ, ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు, సంతనూతలపాడు, మద్దిపాడు మండలాల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, ఎన్ఎస్‌పి డిసి సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, నాదెళ్ల ఆంజనేయులు తదితరులు ఒంగోలు నుంచి ఏలూరివారి పాలెం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు స్త్రీ శక్తి పథకం ఒక వరమని పేర్కొన్నారు. మహిళలు ఈ పథకాన్ని విశేషంగా అభినందిస్తున్నా రన్నారు. ఒంగోలు, మంగమూరు, కామేపల్లివారి పాలెం, సంతనూతలపాడు, పి గుడిపాడు, కొనగానివారిపాలెం, ఏలూరివారిపాలెం గ్రామాల్లో ఈ బస్సుకు టిడిపి నాయకులు, మహిళలు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో చీమకుర్తి మండల టిడిపి అధ్యక్షులు జి రాఘవరావు,మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే గోపి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్‌బాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, కొనగానివారిపాలెం సర్పంచి నాదెళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

ఎరువుల కొరత లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం హయాంలో ఆర్బీకే ల ద్వారా సబ్సిడీపై ఎరువులు సరఫరా చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎందుకు చేయలేకపోతుందని ప్రశ్నించారు? గతంలో 39.5 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు సరఫరా చేస్తే, కూటమి ప్రభుత్వం 32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరిపోతుందని కేంద్రానికి లేఖ రాయడం పట్ల బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహించి తద్వారా జేబులు నింపుకునే కుట్రగా ఆయన ఆరోపించారు. పంటలు పండించేందుకు యూరియా అవసరమన్నారు. కాంప్లెక్స్ ఎరువుల కొనుగోలుతో ముడి పెట్టడం వల్ల రైతులు సకాలంలో పంటలు సాగుచేయలేక, పెట్టుబడి చాలక ఇక్కట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో ప్రైవేటికరించే ప్రక్రియను నిలుపుదల చేయాలన్నారు. ఈ చర్యలువల్ల పేద విద్యార్థులు ఉచిత మెడికల్ సీట్లు కోల్పోతారన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 10 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి 70 నుంచి 80 శాతం నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన పనులు పూర్తి చేసి కాలేజీలను ప్రారంభించాల్సిన కూటి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పార్టనర్‌షిప్ పేరుతో ప్రైవేటీకరించడం చేతగాని తనానికి నిదర్శనమని దుయ్యబట్టారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆయుష్మాన్ భారత్‌లో విలీనం చేసే నిర్ణయాన్ని ఆయన ఖండించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కెవి. రమణా రెడ్డి,పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డి, రైతు రాష్ట్ర నాయకుడు బంగారు బాబు, వైసిపి నగర అధ్యక్షుడు కఠారి శంకర్, బీసీ విభాగం రాష్ట్ర నాయకులు బొట్ల సుబ్బారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ రాష్ట్ర మహాసభల జయప్రదానికి వినతి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్లు యూనియన్ 11వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 20, 21 తేదీల్లో ఒంగోలులో అంగన్‌వాడీ యూనియన్ 11వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలకు రాష్ట్రంలోని 2,056 ప్రాజెక్టుల నాయకత్వం, సెక్టార్ నాయకత్వం రాష్ట్ర నాయకత్వం, ఆలిండియా జనరల్ సెక్రటరీ ఏఆర్ సింధు, అధ్యక్షులు ఉషారాణి హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలలో అంగన్‌వాడీల గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించడానికి ఈ మహాసభ వేదిక కానుందని అన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్‌వాడీ కేంద్రాలలోనే ఉండేలాగా ప్రభుత్వం చట్టం చేయాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి అంగన్‌వాడీ నాయకులతో కమిటీ జరిపించాలని, ప్రీస్కూల్ సక్రమంగా జరిగేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గిద్దలూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు మున్నా, స్వర్ణకుమారి, విజయ, సరస్వతి, రమణమ్మ, బాలమ్మ, సుజాత పాల్గొన్నారు.



మహాసభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అంగన్‌వాడీ నాయకులు, కార్యకర్తలు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-సిఎస్.పురం

గ్రామాల్లో కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక కృ చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని చింతపూడి పంచాయతీలో జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరైన రూ.60 లక్షలతో నిర్మించిన డ్రైనేజ్ కాలువలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. వర్షపు నీరు వృధాగా పోకుండా భూమిలోనికి ఇంకే విధంగా కమ్యూనిటీ సోక్ పిట్ ఏర్పాటు చేయడం ద్వారా నీరు భూమిలోకి ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా కషి చేస్తున్నట్లు తెలిపారు. చింతపూడిలో గుంటిమడుగు శ్రీనివాస్‌వర్మ డ్రైనేజీ సౌకర్యం కల్పించడం పట్ల ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ ట్రస్ట్ చారిటబుల్ అధినేత గుంటిమడుగు శ్రీనివాస్‌వర్మ, మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి చినమాల కొండయ్య, బొబ్బూరి రమేష్, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, చింతపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు పసుపులేటి గురుకష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ మోహన్, చింతపూడి మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

మండలంలోని చింతపూడి, చెన్నప్పనాయనపల్లి గ్రామాల నుంచి వైసీపీ పార్టీని వీడి పలువురు టిడిపిలో చేరారు. వీరందరినీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నాయకులు గుంటిమడుగు శ్రీనివాస్‌వర్మ ఆధ్వర్యంలో చింతపూడి సర్పంచ్ ముప్పాళ్ళ సరోజనమ్మ, ముప్పాళ్ళ వసంత రాజులు, గోగుల వివేక్, షేక్.పెద్దకాసిం, చిన్న కాసిం, మౌలాలి, పాతర కపానందం, ఎర్రగుడి రత్నం, కేసనపల్లి సుందరం, ఎర్రగుడి సలోమిరాజు, పాతర యోబు, జవ్వాజి లక్ష్మీనారాయణ, కేసనపల్లి రాజేష్, పాతర ఏలియా, ఎర్రగుడి దానియేల్, పాతర అంజితో పాటు మరికొందరు వైసీపీ నుంచి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే చిన్నపనాయనపల్లి నుండి గొర్రెల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి, మాజీ ఎంపీపీ తోడేటి పేద్దఅల్లూరయ్యల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 13 కుటుంబాలు టిడిపిలో చేరారు. గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యులు షేక్.రజాక్, షేక్.పెద్దఖాజావలి, ఖాదరవల్లి, షేక్ మీరాసాహెబ్, తమ్మిశెట్టి ఏడుకొండలు, తిరుపతయ్య, కుమార్ తదితరులు టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వైసిపి పార్టీ నుంచి టిడిపిలోకి వలసలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపూడి గ్రామ టిడిపి అధ్యక్షులు టి.గురుకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు మార్కెట్ ఏర్పాటు చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు



చెరువును పరిశీలిస్తున్న నేతలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

ఆక్వా రైతులకు ప్రత్యామ్నాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. కొత్తపట్నంలో ఆక్వా రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 8వ తేదీన ఒంగోలు ఎల్‌బిజి భవనంలో 'రొయ్యల ఎగుమతులపై అమెరికా ఆంక్షలు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత.. ప్రత్యామ్నాయ మార్గాలు' అనే అంశంపై ఆక్వా రైతుల రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని ఈ సమావేశంలో ఆక్వా రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు కోరారు. భారతదేశంలో అమెరికా సాగిస్తున్న 50శాతం టారిఫ్‌ల దాడిపై మన రాష్ట్ర ఆక్వా రైతులపై తీవ్ర ప్రభావం పడినదనీ, అమెరికా టారిఫ్‌పై యుద్ధాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కోవాలన్నారు. రాష్ట్రంలో ఆక్వా రంగంలో రెండున్నర లక్షల రైతులపై ప్రభావం పడుతుందన్నారు. పరోక్షంగా వేలాదిమంది కార్మికులు, ఉద్యోగులు ఆధారపడి ఉన్నారని తెలియజేశారు. ఎగుమతులు తగ్గటం వల్ల ఈ ప్రభావం ఆక్వా రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ స్వామి రెడ్డి మాట్లాడుతూ తీవ్ర సంక్షోభంలో ఉన్న ఆక్వా రైతుల్ని విద్యుత్తు, మేత, సీడు రేట్లుపై ప్రభుత్వ సబ్సిడీ ఇచ్చి ఖర్చు తగ్గించాలని ప్రత్యమ్నయ మార్కెట్ కోసం ప్రయత్నాలు చేయాలని ఈ సమస్యలు పరిష్కారం కోసం రైతులంతా ఐక్య ఉద్యమాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పి.హనుమంతరావు, కే.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలు అనసూయకు గొట్టిపాటి లక్ష్మీ అభినందనలు



ఉత్తమ ఉపాధ్యాయురాలు అనసూయను సన్మానిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలంలోని రాజంపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్‌జిటి బోడపాటి అనసూయకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు



ఉపాధ్యాయులను అభినందిస్తున్న యుటిఎఫ్ నేతలు





అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, సుబ్బారావు

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న జె.భారతి, వై.వి.సుబ్బారావులకు మండల యూటీఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. అవార్డులు అందుకున్న అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాల్లో డిఈఓ కిరణ్ కుమార్‌తో కలిసి యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.వెంకటరమయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ పాదుషా, నాయకులు ఇర్ల కొండయ్య, పఠాన్ నాయబ్ రసూల్ తదితరులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించి అభినందనలు తెలియజేసారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జి.వెంక టేశ్వర్లు, వైవి సుబ్బారావు, జె.భారతిలకు మండలంలోని ఏపీటీఎఫ్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఒంగోలులో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు డి.సుబ్బరాయుడు, దండే శ్రీనివాసులు, జి.రవీంద్ర, ఆర్.సుబ్బయ్య, జె.సుబ్బారావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

కొనకనమిట్ల: మండలంలోని వెలిగండ్ల ఏపీ పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ముట్లూరు సుబ్బారావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు ఎంఇఓ ఎస్‌కె.ఢాంగేషరీఫ్ తెలిపారు. శుక్రవారం ప్రకాశం భవనంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో డిస్ట్రిక్ట్ బెస్ట్ టీచర్ అవార్డును రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మాత్యులు డోల బాలవీరాంజనేయస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్‌ల చేతుల మీదుగా అందుకోవడం జరిగిందన్నారు. అవార్డు గ్రహీత ఎం.సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నన్ను ప్రతిపాదించిన మండల విద్యాశాఖా ధికారులు ఎస్‌కే.డాంగే షరీఫ్, బరిగే నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్.జి.మస్తాన్, సహ ఉపాధ్యాయులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి, ఎంపిటిసి మెట్టు వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ పారి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పి.నాగయ్య, మాజీ ఎంపిటిసి వెలుగొండయ్య, ఎస్‌ఎంసి చైర్మన్ పారి నాగేష్, విద్యార్థుల తల్లి దండ్రులు, జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపారు.

కొండపి: కొండపి మండలంలోని కె.ఉప్పలపాడు జడ్‌పిహెచ్‌స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఏ.కిరణ్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు వచ్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుసన్నకుమార్ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని ప్రకాశం భవనంలో ఈ ఉత్తమ అవార్డును అందచేయడం జరిగింది. ఈ అవార్డును సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

11 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పూరి ఎక్స్‌ప్రెస్‌లో 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని ప్రేమ్‌చంద్, వడపళని, మనీష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే ట్రైన్‌లో మరొక బోగీలో 1కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు నిమిత్తం జీఆర్‌పి పోలీసులకు అప్పగించారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే పోలీసులు రైల్వేస్టేషన్, పలు రైళ్లలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శ్రీకాంత్, ఆంజనేయులు, చెంచయ్య, ఆర్పీఎఫ్, జీఆర్‌పీ ఎస్సై మధుసూదన్ రావు, ఏఎస్ఐ మహబూబ్ బాషా , ఈగిల్ టీం మరియు సిబ్బంది పాల్గొన్నారు. గంజాయిని పట్టుకున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

చీరాల: విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న బొకారో ఎక్స్‌ప్రెస్ రైలులో ఈగల్ టీమ్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఛత్తీస్గఢ్‌కు చెందిన ఇబ్రహీం అనే యువకుని లగేజీ బ్యాగ్‌లో 4 కిలోల గంజాయిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రైల్వే పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో అనుమానిత యువకుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వారి వద్ద గంజాయి, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

వైసిపి నేతలపై కేసు నమోదు

ప్రజాశక్తి-పొన్నలూరు : 'రెడ్డి గారి ప్రభుత్వం వస్తే ఒక్కొక్కడికి రప్ప రప్ప', 'నేడు మీది రేపు మాది' అంటూ రెచ్చగొట్టేలా వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని పైరెడ్డిపాలెంలో నియోజవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఆదిమూలపు సురేష్ సహా పార్టీ నేతలు గణేష్ విగ్రహం దగ్గర ఊరేగింపుగా బయలుదేరి చిన్నారుల చేత రెచ్చగొట్టేలా నినాదాలు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు ఏడుగురు వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. వైసీపీ కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, కదిరి సుధాకర్ రెడ్డి, సిరిగిరి రామకృష్ణారెడ్డి, కదిరి సుధాకర్, కదిరి రవి, కర్ణ మస్తాన్, దారా చిన్నరామయ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనుక్ తెలిపారు.

యూరియాను బ్లాక్‌లో అమ్మితే చర్యలు



తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-దర్శి

యూరియా బ్లాక్‌లో అమ్మితే కఠిన చర్యలు చేపట్టి లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ ఎం.వెంకట శివరామి రెడ్డి మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, జిల్లా సహకార సంగం అధికారి ఎస్.ఇంది రాదేవిలు అన్నారు. శుక్రవారం మండలంలోని రాజంపల్లిలో స్వయం సమద్ధి కోఆపరేటివ్ సొసైటీ షాపును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈ షాపులో యూరియాను ప్రైవేటు వాళ్లకు అమ్ముతున్నట్లు వచ్చిన వార్తలను స్పందించి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేసినట్లు తెలిపారు. యూరియా కొరత రాకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కె.బాలాజీనాయక్, ఏవో కె.రాధ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరులో ఎరువుల దుకాణాలపై శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. మన గ్రోమోర్ సెంటర్‌లో ఎరువుల స్టాక్‌ను పరిశీలించారు. స్టాకు రిజిస్టర్‌కు, గూడెంలో నిల్వ ఉన్న ఎరువులకు తేడాలు ఉండటంతో అమ్మకా లు జరపకుండా నిలిపేసినట్లు అధికారులు తెలిపారు. ఎరువు లను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ రాఘవరావు, ఎస్ఐ నాగేశ్వరరావు, విజిలెన్స్ ఏఓ శివనాగ ప్రసాద్, ఏవో పోతినేని వెంకటరావు పాల్గొన్నారు.

బర్లీ పొగాకు రైతులకు నగదు చెల్లించాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- పొగాకు మొత్తం కొనుగోలు చేయాలి
- 8న తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా
- రైతు సంఘం మండల మహాసభ తీర్మానం



మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య

ప్రజాశక్తి - పంగులూరు

బర్లీ పొగాకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు మొదట ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే పొగాకు కొనుగోలు చేయాలని రైతు సంఘం మండల మహాసభ తీర్మానించింది. గోడౌన్ల కొరత పేరుతో రకరకాల చోట్లకు కొనుగోలు కేంద్రాన్ని మార్చి రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య పేర్కొన్నారు. ఇటీవల వరకు పొదిలిలో కొనుగోలు చేసిన అధికారులు ఇప్పుడు పిడుగురాళ్లకు పొగాకు బేళ్లు తీసుకురమ్మని అటున్నారని, దీనివలన రైతులపై అధిక భారం పడుతుందని అన్నారు. మూడు నెలల క్రితం నుండి కొనుగోలు చేసిన పొగాకుకు డబ్బులు ఇంత వరకు చెల్లించలేదని అన్నారు. కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తామని అధికారులు చెప్పిన అమలు కాలేదని అన్నారు. రాష్ట్రంలో 15 లక్షలు ఎకరాల్లో రైతులు పత్తి పంట సాగు చేస్తున్నారని, ఈ రైతులంతా ఇప్పుడు అయోమయ స్థితిలో పడిపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుబడిపై 11శాతం దిగుమతి సుకం ఎత్తివేశాక దేశానికి 100 లక్షల బేళ్ళు విదేశాల నుండి దిగుమతి కాబోతున్నాయని అన్నారు. ఇక్కడ పండే పత్తిని ఏమి చేయాలో అర్థం కాక రైతుల అయోమయంలో పడ్డారని అన్నారు. పాలు, మొక్కజొన్న, గోధుమలు వంటి 11 రకాల పంటలు విదేశాల నుండి దిగుమతి చేసుకోవద్దని డిమాండ్ చేశారు. మిర్చి, పొగాకు వంటి పంటలకు ప్రభుత్వం ఇస్తానన్న డబ్బులు ఇంతవరకు చెల్లించలేదని అన్నారు. దీనివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం చెబుతున్న ప్రత్యామ్నాయ పంటలు ఏమి సాగు చేసుకోవాలో తెలియక రైతులు గందరగోళంలో పడ్డారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పంటలను ప్రకటించి, వాటిని కొంటామనే గ్యారెంటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయటంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. దీంతో రైతులు అప్పుల పాలయ్యారని తెలిపారు. రైతుల అప్పులను ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం భూ సంబంధమైన విషయాన్ని గందరగోళం చేసిందని, ఈ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అవుతున్న ఇంతవరకు ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు. 970 ఎత్తిపోతల పథకాల నిర్వహణ ప్రైవేటు వాళ్లకి ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని, ప్రైవేటు సంస్థలకు ఇస్తే భారీ నష్టం జరుగుతుందని అన్నారు. దీన్ని రైతులకు, రైతు యాజమాన్యాలకు ఇవ్వాలని కోరారు. ఇతర రాష్ట్రాలు, ఇతర జిల్లాల తరహాలో రాష్ట్రంలో యూరియా, ఇతర ఎరువుల కొరత లేకుండా చూడాలని కోరారు. ముందుగానే ఎరువులను నిలువ చేసుకొని రైతులకు అవసరం మేరకు పంపిణీ చేయాలని అన్నారు. అవసరం లేకున్నా 21లక్షల ఎకరాల భూమిని భూ సేకరణకు ప్రభుత్వం ప్రకటించిందని, ఆ భూమిని గద్దల్లా తన్నుకుపోయేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు కాచుకొని ఉన్నాయని అన్నారు. గతంలో చేసిన భూ సేకరణలో 10శాతం కూడా పరిశ్రమలు రాలేదని, వాటిపై లోన్లు తీసుకొని డబ్బులు వెనకేసుకున్నారని అన్నారు. రిజర్వ్ బ్యాంకు ప్రకటించినట్లు రైతులకు ఎలాంటి షఉరిటీ లేకుండా రూ.2లక్షలు వరకు పంట రుణాలు ఇవ్వాలని కోరారు. కౌలు రైతు సంఘం పూర్వ రాష్ట్ర కార్యదర్శి నాగబోయిన రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల మోసపూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. రైతులు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. మిర్చి, పొగాకు, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేసిన రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అందరూ సంఘటితమై సమస్యలపై ప్రభుత్వాన్ని, అధికారులను నిలదీయాలని కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు అధ్యక్షతన జరిగిన సభలో మండలంలోని పలువు రైతులు పాల్గొన్నారు.

రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

రైతు సంఘం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్ష, కార్యదర్శులు ఇంటూరి శ్రీనివాసరావు, మానవ హరిబాబు, ఉపాధ్యక్షులు మద్దినేని సురేష్, తలపనేని సుధాకర్, సహాయ కార్యదర్శి తలపనేని స్వాములు, కోశాధికారి నాదెండ్ల శ్రీను ఎన్నికయ్యారు. కరణం రామారావు, చిలుకూరి వీరయ్య, పులిఖండం అంజిరెడ్డి, నార్ని రంగారావు, ధూళిపాళ్ల వెంకటరావు, పోలూరు అంజిరెడ్డి, ఎర్రమనేని వెంకటకృష్ణ, వడ్డవల్లి శంకరరావు సభ్యులుగా ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న రేఖ ఎలిజిబిత్

ప్రజాశక్తి - అద్దంకి

అంగన్‌వాడీలకు ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్‌వాడి కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, ఆయాలకు పదోన్నతులు ఇవ్వాలని అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ అంగన్‌వాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపటం లేదని ఆరోపించారు. నెట్వర్క్ లేని సెల్ ఫోన్ ఇచ్చి ఆన్లైన్ వర్క్ చేయిస్తున్నారని అన్నారు. ఆన్‌లైన్ యాప్‌లు పనిచేసే 5జీబి నెట్వర్క్ కలిగిన సెల్ ఫోన్లు ఇవ్వాలని కోరారు. ఎఫ్ఆర్ఎస్ విధానం వలన గ్రామీణ ప్రాంతాల్లో సర్వర్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీనిని వెంటనే రద్దు చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా చొరవ చూపాలని కోరారు. ఇటీవల ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీల అమలు కోసం అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ కోరిసపాడు ప్రాజెక్టు మహాసభ అద్దంకిలోని అంబేద్కర్ భవనంలో ఆర్ చైతన్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందర్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కార్మికుల హక్కులు కాపాడాలని కోరారు. కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్స్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు బలోపేతం చేయటం కోసం అంగన్‌వాడి కార్యకర్తలు పోరాటాల్లో పాల్గొనాలని అన్నారు. అనంతరం 17 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్ష, కార్యదర్శులు ఎం వరలక్ష్మి, ఆర్ చైతన్య, వర్కింగ్ అధ్యక్షురాలు పి పద్మజ, కోశాధికారి ఈ భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు తంగరాల వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా లాయర్ అసోసియేషన్ నాయకులు డి గంగాధర్, ప్రజా సంఘాల నాయకులు నాగేశ్వరరావు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం



అర్జీ పరిశీలిస్తున్న నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ప్రజా దర్బార్‌లో ప్రజల నుండి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు శాసన సభ్యులు వేగేసన నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వయంగా స్వీకరించారు. అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్జీలకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో సంప్రదించి పరిష్కరిస్తామని అన్నారు. టిడిపి నాయకులు గొలపల శ్రీనివాసరావు, అఫ్జల్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న యుటిఎఫ్, జెవివి నాయుకులు

యుటిఎఫ్ సీనియర్ నేతలకు సన్మానం

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని దాచూరి రామిరెడ్డి స్వర్ణోత్సవ భవనంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైందని, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని అన్నారు. అలాంటి వృత్తిలో ఉద్యోగ విరమణ చేసిన యుటిఎఫ్ నాయకులను గౌరవించుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన యుటిఎఫ్ నాయకులు రామకృష్ణారెడ్డి, సైకం వెంకటేశ్వర్లు, టి రామ్మూర్తి, సైదులు, చంద్రశేఖర్, కరుణ కుమారి, జయరాజు, గవిని నాగేశ్వరరావు, లక్ష్మీ సుబ్బులు, వై భాస్కరరావును సన్మానం చేశారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు, శ్రీను, యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి సూరిబాబు, బి పిచ్చయ్య, బండి బిక్షాలు బాబు, మురళి, గుమ్మా శ్రీనివాస్ పాల్గొన్నారు.



రాధాకృష్ణన్‌కు నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

మెదరమెట్ల : ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులైన ఎల్ వెంకటేశ్వరరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ప్రసాద్ బాబు, పి హరిబాబు, బొనిగల శ్రీనివాసరావు, టి నాగేశ్వరరావు తోపాటు సిపిఎం నాయకులు ఎం ఆంజనేయులు, డి మాణిక్యరావు, వై రవీంద్రబాబు, ఎస్ కోటేశ్వరరావు, కె హరిబాబు పాల్గొన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఆనంద బాబు

పేదల ఆరోగ్య రక్షణే లక్ష్యం

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం మోదుకూరు గ్రామానికి చెందిన నలుగురు, పెద్దగాదెలవర్రు గ్రామానికి చెందిన ఇద్దరు, చిగాదెలవర్రు, ఆలపాడు, వలివేరు, దుండిపాలెం గ్రామాలకు చెందిన నలుగురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. వీరి చికిత్సకు అయిన బిల్లులను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సుతో సీఎంఆర్ఎఫ్ కార్యాలయం నుండి మంజూరైన నగదును చెక్కు రూపంలో శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. రూ.4,07,949 విలువైన చెక్కులను అందజేశారు.



సహాయనిధి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల : సిఎం సంక్షేమ నిధి ద్వారా పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అర్హులైన 26 మంది లబ్ధిదారుల వైద్యం కోసం మంజూరైన రూ16,84,405 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ప్రజల వైద్య ఖర్చులకు సిఎం సహాయ నిధి బాధిత కుటుంబాలకు, నిరుపేదలకు ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు.



సర్వేపల్లి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

ప్రజాశక్తి - బాపట్ల

భారతీయ తత్వశాస్త్ర విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబా అన్నారు. రాధాకృష్ణన్ 137వ జయంతి సందర్భంగా పట్టణంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో స్వరేపల్లి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడారు. రాష్ట్రపతి పీఠాన్ని అధిష్టించి, భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని అన్నారు. ఆయన రచించిన గ్రంథాలు అజరామరం అన్నారు. భారతరత్న పురస్కారాన్ని అందుకొని, ఉపాధ్యాయులకు ఎనలేని ఖ్యాతి ఆర్జించి పెట్టారని అన్నారు. ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించి, అత్యున్నత స్థానానికి చేరుకోవడంలో ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. యునెస్కో అధ్యక్షునిగా పని చేసి, దేశ ఖ్యాతిని దశ దిశలా చాటారని అన్నారు. బాపట్లకు చెందిన కామరాజు హనుమంతరావుకు తన కుమార్తెను ఇచ్చి వివాహం జరిపించి బాపట్ల వియ్యంకుడిగా బాపట్లకు కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టారని అన్నారు. కార్యక్రమంలో అప్పికట్ల హైస్కూల్ ఉపాధ్యాయులు షేక్ జిలానీ, మల్లికార్జునరెడ్డి, బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

'గురుకుల' ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎస్టియు సోషల్ వెల్ఫేర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి చిన్నయ్య

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్టియు సోషల్ వెల్ఫేర్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి చిన్నయ్య డిమాండ్ చేశారు. స్థానిక ఎఐటియుసి భవనంలో సాంఘిక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నయ్య మాట్లాడుతూ ప్రస్తుతం గురుకుల సొసైటీలో ఉపాధ్యాయుల ప్రమోషన్లు కోర్టు వివాదాల కారణంగా నిలిచిపోయాయని తెలిపారు. ఉపాధ్యాయులు ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న ఈ సమస్యను సొసైటీ సెక్రటరీ చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలని కోరారు. పాఠశాలల టైమ్ టేబుల్‌లో సవరణ అవసరమనానరు. ప్రస్తుతం అమల్లో ఉన్న



మాట్లాడుతున్న చిన్నయ్య

పాఠశాల సమయాన్ని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగించాలన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతికి తోడ్పడేలా స్టడీ అవర్స్‌ను ఉదయం 7 -45 నుంచి 8-45 వరకు నిర్వహించాలని సూచించారు. జనవరి 2022 నుంచి ఆగస్టు 2022 వరకు రావాల్సిన పిఆర్‌సి శాలరీ డిఫరెన్స్ అమౌంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ టీచర్స్‌ను రెగ్యులర్ చేయడంతో పాటు, పార్ట్‌టైమ్ టీచర్స్ వేతనాన్ని 2022 పిఆర్‌సి ప్రకారం పెంచాలన్నారు. వీలైతే వారిని కాంట్రాక్ట్ బేసిస్‌లోకి మార్చాలన్నారు. ఈసమావేశంలో ఎస్టియుజిల్లా అధ్యక్షుడు ఎర్రయ్య, నాయకులు వి. శాంతారామ్, కె.అచ్చయ్య, వి. శ్రీరాములు, వంశీకష్ణ, బ్రహ్మేంద్ర, పార్ట్ టైమ్ టీచర్స్ రవి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న సంస్థ ప్రతినిధులు

చిన్నారులలకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మిలాద్-ఉన్-నబీ హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డు లోని బొమ్మరిల్లు అనాధ పిల్లల ఆశ్రమంలో స్వీట్స్, పండ్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ హజ్రత్ మహమ్మద్ ప్రవక్త బోధించిన నిజాయతీ, కరుణ, సమానత్వం విలువలను అందరూ ఆచరించాలన్నారు. ఆయన చూపిన మార్గం యావత్తు ప్రపంచానికి ఆదర్శనీయమని తెలిపారు. మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ హజ్రత్ మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ఆయన బోధనలలో అందరూ సమానులేనని, ఉన్నవారు లేనివారికి సాయం అందించాలని తెలిపేవారన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మరిల్లు నిర్వాహకులు షేక్ ఖాసిం, నత్తల శ్రీనివాసరావు మోటుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

7న 'దాచూరి' మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మాజీ శాసనమండలి సభ్యులు దాచూరి రామిరెడ్డి స్మారక రెగ్యులర్ మెడికల్ క్యాంపు స్థానిక నెల్లూరు బస్టాండ్ సమీపంలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే ఈ శిబిరంలో బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం కలిగిన రోగులకు 2 నెలలకు అవసరమైన మందులు కేవలం రూ.200 అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో వివిధ విభాగాల్లో అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాళం శివన్నారాయణ, డాక్టర్ బి. హరిబాబు, డాక్టర్ సిహెచ్ సుధాకర్ బాబు,డాక్టర్ యల్. జాన్ రిచర్డ్స్, డాక్టర్ చాపల వంశీకష్ణ, డాక్టర్ ఎస్. ధీరజ్ బాబు, డాక్టర్ ఎస్. సందీప్ ప్రకాష్, డాక్టర్ జి. చైతన్య, డాక్టర్ ఎం.శరత్, డాక్టర్ కొల్లా భారతి, డాక్టర్ ఎస్‌కె.సమీర్ శర్మ, డాక్టర్ రంజిత్ బాషా, డాక్టర్ రవితేజ, డాక్టర్ సుందర్ ప్రసాద్, ప్రముఖ కార్డియాలాజిస్ట్ కె. శ్రీధర్ బాబు, పి.శ్రీనాథ్, ఎం. చైతన్య కష్ణ పాల్గొని వైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. ఈ పాటికే వైద్యం పొందుతున్న రోగులు బిపి, షుగర్ రక్త పరీక్షలు చేయించుకుని ఆయా రిపోర్టులు తో పాటు, పాత మందుల చీటీలతో వైద్య శిబిరానికి రావాలన్నారు. కొత్తగా వచ్చే వారు వైద్య పరీక్షలు చేయించుకొని ఆ రిపోర్టు, వాడే మందుల చీటీ, ఆధార్ కార్డు తెచ్చుకోవాలన్నారు.

ఎఎంసి చైర్మన్ వెంకట్రావుకు సన్మానం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన టిడిపి సీనియర్ నాయకుడు, శివపురం గ్రామ మాజీ సర్పంచ్ రాచగర్ల వెంకట్రావును టిడిపి నగర ముస్లిం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. భాగ్యనగర్ లోని ఆయన కార్యాలయంలో కలిసిన ముస్లిం నాయకులు వెంకట్రావును ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్ హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిబద్ధతగా, నిజాంయతీగా పార్టీ అభివద్ధి కోసం, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం రాచగర్ల వెంకట్రావు కృషి చేశారన్నారు.ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వెంకట్రావు పేరును ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు సిఫార్సు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపిలో కష్టపడే కార్యకర్తలకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు



వెంకట్రావును సన్మానిస్తున్న ముస్లిం నేతలు

నాయకత్వంలో గుర్తింపు. గౌరవం ఉంటుందన్న సంగతి మరోసారి రుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సిలార్, టిడిపి సీనియర్ నాయకులు షేక్ మస్తాన్, షేక్ ఖాసిం, షేక్ ఖాజా మస్తాన్, షేక్ గఫూర్, షేక్ కాలేషా, షేక్ కరీముల్లా, సయ్యద్ కరీముల్లా, అబ్దుల్లా, షేక్ అఫ్జల్, షేక్ సుభాని, షేక్ ఆలీ, షేక్ ఉమర్, పాల్గొన్నారు.

8 మంది అడహక్ తహశీల్దార్లుగా నియామకం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో 8 మంది ఉప తహశీల్దార్లను అడహక్ తహశీల్దార్లుగా నియమిస్తూ కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో ముగ్గురు ఉప తహశీల్దార్లు ప్రకాశం జిల్లాకు చెందిన వారు కాగా, ఇద్దరు బాపట్ల జిల్లాకు, మరో ముగ్గురు నెల్లూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారు. సంతనూతలపాడు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్‌కె. ఎమ్‌డి రఫీకి ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతి కల్పించారు. చీమకుర్తి ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జి ఎన్.జయలక్ష్మిని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడహక్ తహశీల్దార్‌గా నియమించారు. ఒంగోలు అర్బన్‌లో పనిచేస్తున్న సిహెచ్.కృష్ణ మోహన్‌ను త్రిపురాంతకం తహశీల్దారుగా నియమించారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండలంలో డిటీగా పనిచేస్తున్న కె.రవికుమార్‌ను అదే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడహక్ తహశీల్దార్‌గా నియమించారు. మంగళగిరిలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న జె.వేణుగోపాల్‌ను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడహక్ తహశీల్దార్‌గా నియమించారు. సిఎస్‌పురం మండలంలో డిటీ పనిచేస్తున్న పి.వెంకటేశ్వర్లును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడహక్ తహశీల్దార్‌గా నియ మించారు. ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తున్న ఎన్‌విబి.రాజేష్‌ను సింగరాయకొండ తహశీల్దార్‌గా నియమించారు. చీరాల సిఎస్‌డిటీ జి.గీతారాణిని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడహక్ తహశీల్దారుగా నియమించారు.

ఎఎంసి చైర్మన్‌గా 'రాచగర్ల'

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఒంగోలుకు చెందిన రాచగర్ల వెంకట్రావు నియమితులయ్యారు. ఆయన టంగుటూరు మండలం మల్లవరప్పాడు పంచాయతీ పరిధిలో శివపురం గ్రామంలో 1966 జనవరి4 న రైతు కుటుంబంలో జన్మించారు. పదో తరగతి వరకు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం చదివారు. ఇంటర్మీడియట్, డిగ్రీ ఒంగోలు లోని వివిఎం డిగ్రీ కాలేజీ లో చదివారు. డిగ్రీ చదివే రోజుల్లో 1985-86 మధ్య కాలేజీ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ గా పనిచేశారు. 1995లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న గడ్డం ఈశ్వరమ్మ

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గడ్డం ఈశ్వరమ్మ

ప్రజాశక్తి - ఒంగోలు

పిల్లిపల్లి మండలం పెద్దచెర్లోపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గడ్డం ఈశ్వరమ్మ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం విజయవాడలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈశ్వరమ్మ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈశ్వరమ్మ విద్యార్థుల్లో సజనాత్మకతను పెంపొందిస్తూ అభ్యుదయ మార్గదర్శిగా నిలుస్తున్నారు.1996 డిఎస్‌సి ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. దాదాపు మూడు దశాబ్దాలుగా అనేక వేల మంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించారు. వలేటివారిపాలెం మండలం అంక భూపాలపురం ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న స్టేట్ బ్యాంకు అధికారులు

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గురుతరమైందని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా రీజనల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక స్టేట్ బ్యాంక్ రీజనల్ కార్యాలయంలో శుక్రవారంఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 50 ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆర్‌ఎం వెల్లంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మార్గనిర్దేశకులన్నారు. సమాజంలో గురువు పాత్ర ఎంతో కీలకమన్నారు. అలాంటి గురువులను సన్మానించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో వేతన ఖాతాలు కలిగి ఉంటే అనేక ప్రయోజనాలను కల్పిస్తున్నామన్నారు. వ్యక్తిగత, గహ, విద్యా రుణాలను త్వరితగతిన మంజూరు చేస్తున్నామని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఏ.కిరణ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు మార్గనిర్దేశకులను తయారు చేసే ఉపాధ్యాయుల వత్తి ఎంతో పవిత్రమైందన్నారు. నేటి సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ వత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి డి.చంద్రమౌళీశర్వరావు, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు వేదం రాజేష్ బాబు, హారతి, రవికుమార్, హెచ్ ఆర్ మేనేజర్ జెఎన్‌వి ఎస్.నళినీకాంత్, కె.జానకిరామయ్య, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ డిప్యూటీ రీజనల్ సెక్రటరీ వేమజాల శ్రీనివాసరావు, ఎస్‌బిఐ ఒఎ జోనల్ సెక్రటరీ సిహెచ్. శ్రీనివాసరావు, ఒంగోలు, టంగుటూరు ఎంఇఒలు టి.కిషోర్ బాబు, తన్నీరు బాలాజీ, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు



అవార్డు అందుకుంటున్న శారద, రోజారమణి, బూసం లలితాంబ


ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పూనూరు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు తన్నీరు అంకరాజు, సూరవరపుల్లి ఎంపిపి (ఎస్‌సి)పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న శారద ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బాపట్లలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లా అధికారులు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, ఎంపీ కృష్ణ ప్రసాద్, కలెక్టర్ వెంకట మురళీ చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న పిఇటి, హెచ్‌ఎంలను ఎంఈఓలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, చిలుకూరు గోపీలు, మండలంలోని వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు రాఘవరెడ్డి, వెంకటనారాయణ, రామతులసి, రవి శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, దేవేంద్రరావు, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, వీరాంజనేయులు, రవికుమార్ అభినందించారు.

భట్టిప్రోలు : బాపట్ల పట్టణంలోని అన్నం సతీష్ ప్రభాకర కాపు కళ్యాణ మండపంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో మండలంలోని వెల్లటూరు ఎంపీపీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రోజారమణి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందారు. బాపట్ల శాసన సభ్యులు వేగేసిన నరేంద్రవర్మ అధ్యక్షత వహించిన సభలో పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎంఎల్‌సి పోతుల సునీత, డీఈఓ ఎస్ పురుషోత్తం పాల్గొన్నారు.

వేటపాలెం : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన బూసం లలితాంబ, జరుబుల శ్రావణి, తెలగతోటి ఇందిర, పోపూరి రంగారావులను ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నాగేంద్ర వర్మ, ఎంఎల్‌సి పోతుల సునీత, ఆర్జెడి, కలెక్టర్ వెంకట మురళి, డిఇఒ పురుషోత్తం శాలువా, మెమొంటో, సర్టిఫికెట్‌తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలను ఎంఈఓలు, యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు, బంధువులు, మిత్రులు అభినందించారు.

నిజం పట్నం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలని హెచ్‌ఎం సిహెచ్ బాపయ్య కోరారు. స్థానిక ఎక్స్ సర్వీస్మెన్ కాలనీలో గురుపూజోత్సవం శుక్రవారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు హెచ్‌ఎం సిహెచ్ బాపయ్యను, ఉపాధ్యాయులు ఆరిపున్నీసాను దుశాల్వాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రజిని, గ్రామ పెద్దలు సాంబయ్య, కోటేశ్వరరావు, రాజారత్నం, పాల్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

సమాజ నిర్మాణంలో గురువులదే కీలక పాత్ర

ప్రజాశక్తి - బాపట్ల

శక్తివంతమైన సమాజ నిర్మాణానికి గురువుల పాత్ర వెలకట్టలేనిదని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అన్నం సతీష్ ప్రభాకరకాపు కల్యాణ మండపంలో విద్యా శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకట మురళితో కలిసి ఎమ్మెల్యే నరేంద్రవర్మ పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ నరేంద్ర వర్మ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అధికారులతో కలిసి ఆయన ప్రశంసా పత్రాలు, అవార్డులను అందజేశారు. పట్టణానికి చెందిన ఎవివి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు యడ్ల సత్యవతికి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు అవార్డు అందజేశారు. మునిసిపల్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు కత్తి శ్రీనివాసరావు, చెరువుజమ్ములపాలెం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం వివి కృష్ణారావు, మరుప్రోలువారిపాలెం జడ్పీ హైస్కూల్, హెచ్‌ఎం ఎ రమాదేవి, చెరువుజమ్ములపాలెం పిఇటి బి వీరచంద్రరావు, పిట్టలవానిపాలెం మండలం అల్లూరు జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎల్ కోటేశ్వరరావు, కర్లపాలెం మండలం పేరలి ఎంపిపిఎస్ ఎస్‌జిటి వై విజయలక్ష్మి, బాపట్ల మండలం ముత్తాయపాలెం ఎంపీపీఎస్ ఎస్‌జిటి బి విజయలక్ష్మి, హనుమాన్ నగర్ ఎంపీపీఎస్ ఎస్‌జిటి బి .శ్రీనివాసరావు, బాపట్ల పట్టణం దరివాద కొత్తపాలెం మున్సిపల్ హై స్కూల్ అసిస్టెంట్ కె కవితా దేవి, కర్లపాలెం మండలం పెద గొల్లపాలెం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం స్కూల్ అసిస్టెంట్ రాహుల్ దేవదత్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ పోతుల సునీత, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఆర్జేడీ గ్లోరియా, డీఈఓ పురుషోత్తం, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యడ్ల సత్యవతికి అవార్డు అందజేత

రైతుల గోడు పట్టని ప్రభుత్వం

ప్రజాశక్తి - బాపట్ల

యూరియా కోసం రైతులు రోడ్డె ఎక్కినా కూటమి ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితుల్లో లేదని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెరుగు నాగార్జున అన్నారు. మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి ఆధ్వర్యంలో స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన కొనసాగుతుందని అన్నారు. రైతు సమస్యలపై ఆయన ధ్వజమెత్తారు. వ్యవసాయం దండగనే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తుంటే ఎరువుల కావాలంటే క్యూలో నిలబడక తప్పదని మంత్రి అచ్చెం నాయుడు అంటున్నారని అన్నారు. ఈ విధంగా అన్నదాతలతో అమాత్యులు ఆడుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్డీఓ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తుందని అన్నారు. ఎరువుల బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటున్నారని అన్నారు. ధాన్యం క్వింటాకు రూ.1400 ధర చూపలేని ప్రభుత్వం ఉత్పత్తి ఖర్చులు భారీగా పెంచి రైతులకు వ్యవసాయం అంటే దండగనే భావన కల్పిస్తున్నారని అన్నారు. తాజాగా పిట్టలవానిపాలెంలో 6200 మంది రైతులకు 24వేల బస్తాలు అవసరం ఉండని, కేవలం 960 బస్తాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. అక్కడి రైతులు ఎరువుల కోసం రోడ్డు ఎక్కారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, వైసిపి పట్టణ, మండల అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్లు దొంతిబోయిన సీతారామిరెడ్డి, గవిని కృష్ణమూర్తి, వైసిపి నాయకులు కోకి రాఘవరెడ్డి, ఎంపిపి చిన్నపోతుల హరిబాబు, మందే విజయకుమార్, నక్కా వీరారెడ్డి, కొక్కిలిగడ చెంచయ్య, వడ్డీముక్కల డేవిడ్, చల్లా రామయ్య, నర్రావుల వెంకట్రావు, ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి, పిన్నిబోయిన ప్రసాదు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నేతలు

వేమూరు : రాష్ట్రంలో కూటమి నాయకులే యూరియా కొరత సృష్టించి దందా సాగిస్తున్నారని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. కూటమి నేతల కనుసన్నల్లోనే యూరియా బ్లాక్ మార్కెట్ వ్యవహారాలు సాగుతున్నాయని అన్నారు. చెరుకుపల్లిలోని వైసిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. యూరియా కోసం రైతులు రోజంతా లైనులో నిల్చున్నా దొరకడం లేదని అన్నారు. వైఎస్ జగన్ పాలనలో యూరియా కొరత అన్నమాటే లేదని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే రైతులకు ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించారు. కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందంటున్న చంద్రబాబు మాటలు నిజమైతే రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి, బ్లాకులో కొనుక్కోవాల్సిన దుస్థితి ఎందుకొచ్చాయని అన్నారు.




జెండాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న ముస్లిం పెద్దలు

భక్తి శ్రద్ధలతో మీలాద్ ఉన్ నబి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ముస్లింలు మీలాద్ ఉన్ నబీ దుగను అత్యంత భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ఇస్లాం మత స్థాపకుడు ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా మీలాద్ ఉన్ నబి పండుగ జరుపుకుంటారని స్థానిక బొమ్మల సెంటర్లోని మస్జిద్ ఏ అహార్ పెద్ద మసీదు ఇమామ్ షాహిద్ తెలిపారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇమామ్ మాట్లాడుతూ ఇస్లామిక్ చాంద్ర మాన క్యాలెండర్ ప్రకారం మూడో నెలైన రవి ఫుల్ అవ్వల్లో ఈ పండుగ వస్తుందని తెలిపారు. నీలాదూర్ నబి అంటే ప్రవక్త జననమని అర్థమని తెలిపారు. ఇస్లాం జెండాలతో మసీదు నుండి చీరాల రోడ్డో ర్యాలీ నిర్వహించారు. మసీదు పెద్దలు అహ్మద్ బాషా, నబీసా, కాలేషా, మస్తాన్, మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేటపాలెం : ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగ మండలంలోని ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వీధుల గుండా జెండాలతో ఊరేగింపులు నిర్వహించారు. ముబారక్ మస్జిద్ ఇమామ్ మౌలానా అల్లా ఉద్దీన్ రజ్వీ మాట్లాడారు. మహా ప్రవక్త జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని తెలిపారు. సుబాని మష్ కూరి, షఫీవుల్లా, అన్వర్ బేగ్, ఫకరహమద్, రహంతుల్లా, రఫీ, మౌలానా బెగ్ మాబుజాని, ముతవల్లి సయ్యద్, జునైద్, హనిఫ్ సాబ్, మాబుజాని, మాజీ వార్డు సభ్యులు సుభాని పాల్గొన్నారు.



కుర్చీలు అందజేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని అంగనవాడి కేంద్రానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, యానిస్కో అవార్డు గ్రహీత బొలిశెట్టి శ్రీనివాసరావు, వాసవిక్లబ్ గవర్నర్ పులికొండ శ్రీనివాసరావు ఆఫీసియల్ విజిట్ సందర్భంగా కుర్చీలు అందజేశారు. అంగన్‌వాడి కేంద్రంలో ప్రీస్కూల్ విద్యార్థులకు అవసరమైన ఆట పాటలతో కూడిన విద్య అందిస్తూ ఉంటారని అన్నారు. దీనికి కేంద్రంలో పనిచేసే సిబ్బందితోపాటు చిన్నారుల తల్లి, దండ్రులు వివిధ పనులపై వచ్చిన సమయంలో కుర్చీలు లేక నేలపైనే కూర్చోవల్సిన దుస్థితిని గమనించి కుర్చీలు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే అత్యంత పోషకాలు గలిగిన ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, అంగన్‌వాడి కార్యకర్తలు సుజాత, లీలావతి పాల్గొన్నారు.



ప్రొఫెసర్ మహేష్‌బాబును సత్కరిస్తున్న దృశ్యం

బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ వర్క్ షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో గత 3 రోజులుగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శుక్రవారం తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడారు. వర్క్ షాపుకు హైదరాబాద్ నిక్మర్ యూనివర్సిటీ నుండి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ బి మహేష్ బాబు వివిధ అంశాలు వివరించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి కిరణ్ కుమార్ మాట్లాడారు. ఎం ప్రవీణ్ సమన్వయ కర్తగా వ్యవహరించారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పతకాలు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, ధ్రువీకరణ పత్రాలు శుక్రవారం అందజేశారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ పల్లికొండ శ్రీనివాసరావు, ప్రమీలారాలు దంపతులు గ్రామానికి వచ్చిన సందర్భంగా విద్యార్థులకు అందజేశారు. తొలుత గ్రామంలోని ఆర్య, వైశ్య కళ్యాణ మండపం వద్ద గల మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నోటు పుస్తకాలు, బిస్కెట్లు అందించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు, నంబూరు తేజ్ కుమార్ పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బర్లీ పొగాకు నిల్వల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులకు అండగా నిలవాలని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరారు. సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో కలిశారు. పొగాకు కొనుగోలు, నిధులు జమ, యూరియా నిల్వలు వంటి అంశాలపై మంత్రితో చర్చించారు. ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ప్రతి రైతు పంటను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన పొగాకును నిల్వ చేసేందుకు గోదాములు


మంత్రి అచ్చెన్నతో మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు

గుర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు రూ.110 కోట్ల విలువైన బర్లీ పొగాకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం రూ.54 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పిఎసిఎస్‌ల ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బర్లి సాగును నిషేధిస్తున్నామని తెలిపారు. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మొక్కజొన్న, శనగ, కంది, మినుము, పెసర సాగు చేసేలా సబ్సిడీపై విత్తనాలు అందించేందుకు చొరవ చూపాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి నల్లబర్లీతో పాటు తెల్లబర్లి పొగాకు సైతం కొనుగోలు చేయాలని మంత్రి అచ్చెన్నను కోరారు.


యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు

రైతులు ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పోటుమేరక, సింగుపాలెం, నల్లూరు పాలెం గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో రైతులకు యూరియా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు, సొసైటీలకు, జిడిసిఎంఎస్‌లకు యూరియాను తెప్పించినట్లు తెలిపారు. రైతులు యూరియా దొరకదు అన్న అపోహతో ఎక్కువ మోతాదులో తీసుకెళ్లరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ అవసరం మేరకు యూరియా తీసుకెళ్లాలని, ఈ ఎరువుల పంపిణీ కేంద్రాల్లో పట్టాదారు పాస్ పుస్తకం, కౌలు రైతు పత్రం, ఆధార్ కార్డుతో సంప్రదించి ఎరువులు తీసుకోవాలని చెప్పారు. రైతులు ఆందోళన చెందవద్దని, అందరికీ సరిపడా ఎరువులు త్వరలో అందరికీ అందుతాయని తెలిపారు. విఆర్‌ఒలు, ఏఈఓ సుమంత్, నవీన్, సాయి పాల్గొన్నారు.


నిత్యావసర సరుకులు అందజేస్తున్న రాజేష్

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని కొత్తపేటలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఒక కుటుంబాన్ని స్వయంగా కలిసి సమస్యలు తెలుసుకున్న చాట్రాసి రాజేష్ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకున్న ఆయన వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఒక నెల ఇంటి అద్దె స్వయంగా చెల్లించడతో పాటు నెల రోజులకు సరిపడు నిత్యవసర సరుకులు అందజేశారు. 'మన చీరాల, మన రాజేష్' అనే నినాదంతో ఆయన సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

పశువైద్య సేవలపై సమీక్ష

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఏరియా పశువైద్య శాలలో అద్దంకి, కొరిశపాడు మండలాల సమీక్ష సమావేశం డాక్టర్ కెవి బ్రహ్మయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. వివిధ విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు గాలికుంటూ నివారణ టీకావేయనున్నట్లు తెలిపారు. పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బ్లాంకెట్ సర్వే గురించి ఎఐ జమ చేయుట, శాంపిల్ సర్వే, జొన్నలు, దాణా రేమిత్తన్స్ గురించి వివరించారు. కార్యక్రమంలో పశు వైద్యుల సిబ్బంది, ఎహెచ్ఎలు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి రోటరీ కృషి

రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ

ప్రజాశక్తి - పంగులూరు

విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు పొందాలని, అందుకోసం రోటరీ క్లబ్ కావలసిన సహకారాన్ని అందిస్తుందని రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీరనారాయణ, రామారావు మాట్లాడుతూ మండలంలో ఈపాటికే అనేక పాఠశా లలకు బెంచీలు, కొంతమంది విద్యార్థులకు సైకిళ్ళు, వాటర్ ప్లాంట్లు ఇచ్చినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. గత నెల 19న నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

ఇటీవల జరిగిన డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులు సాధించిన నూతన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. పాఠశాల హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ, సీనియర్ రొటేరియన్ తాటిడిచిన సుబ్బారావు, గరిమిడి జగన్మోహనరావు, డాక్టర్ బండారుపల్లి రమేష్, పేర్ని వీరనారాయణ, హెచ్ఎం వడ్లమూడి వేణు బాబు, సంధిరెడ్డి శ్రీహరి, లక్ష్మయ్య, లక్ష్మీనారాయణ

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 63వ ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు హాజరై మాట్లాడారు. డాక్టర్ రాధాకృష్ణ మైసూరు విశ్వ విద్యాలయంలో తత్వశాస్త్ర ప్రొఫెసర్‌గా, ఆంధ్రా, కలకత్తా, బెనారస్ విశ్వ విద్యాలయాల వైస్ చాన్సలర్‌గా, రాష్ట్రపతిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన 24 సార్లు నోబెల్ బహుమతికి నామినేట్ అయ్యారని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల ప్రాధాన్యతపై మాట్లాడుతూ తరగతి గదుల నుంచే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని, అజ్ఞాన చీకటిని తొలగించి జ్ఞానాన్ని నింపేవారు గురువులేనని అన్నారు. తల్లి, దండ్రుల తరువాత విద్యార్థులను అత్యంత ప్రేమతో చూసుకునే ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతో అనందంగా ఉందని అన్నారు. అనంతరం


ఉపాధ్యాయులను సన్మానించిన చైర్మన్ సాంబశివరావు

పోలుదాసు రామకృష్ణ ఆధ్వర్యంలో 12 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఎన్ఆర్ అండ్ పిఎం హై స్కూల్ హెచ్ఎం బి సాల్మన్, చుక్కా శ్రీనివాసరావు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, సిహెచ్ బాల వెంకటేశ్వరరావు, డాక్టర్ పి శివాంజనేయ ప్రసాద్, ఎ నాగ వీరభద్రాచారి, మువ్వల సాంబశివ రావు, నక్కల వెంకట సుబ్బారావు, పులిమి శ్రీకృష్ణ ప్రసాద్, అమరా వీరాంజనేయులు, ఎ సదాశివన్నారా యణను సన్మానించారు. కార్యక్రమంలో చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, వలివేటి మురళీకృష్ణ, డివి సురేష్, గుద్దంటి రమేష్ పాల్గొన్నారు.

రోడ్లపై ఆవులు..గోశాలకు తరలింపు

ప్రజాశక్తి - రేపల్లె

మున్సిపల్ కమీషనర్ కె సాంబశివరావు ఆదేశాల ప్రకారం పట్టణంలోని వివిధ రోడ్లపై సంచరిస్తున్న ఆవులను పారిశుధ్య విభాగం సిబ్బంది గోశాలకు తరలించారు. ఆంధ్రరత్న హైస్కూల్లోకి తరలించి అక్కడి నుంచి లారీలో తెనాలి, గుంటూరు గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల మీదకు ఆవులను యజమానులు వదల కుండా ఇళ్ల వద్దనే ఉంచుకోవాలని సూచించారు. ఎక్కడైనా రోడ్లమీద ఆవు కనిపిస్తే, వెంటనే పట్టించి గోశాలకు తరలించటం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్లపై సంచరించు ఆవుల యజమనాలకు రోడ్లపై యధచ్ఛగా ఆవులను వదిలిన యడల ఇకపై ఉపేక్షించేది లేదని తెలిపారు. ఆవలను రోడ్లపై వదిలిన యజమనలకు అపరాధా రుసుం విధించి ఆ ఆవులను గోశాలకు తరలింప చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు పాల్గొన్నారు.

చందలూరు మాజీ సర్పంచి మృతి

ప్రజాశక్తి - పంగులూరు


అలివేలు మంగమ్మ (ఫైల్)

మండలంలోని చందలూరు మాజీ సర్పంచ్ పెంట్యాల అలివేలు మంగమ్మ (87) శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె 2006 నుండి 2011 వరకు సర్పంచిగా పనిచేశారు. శనివారం ఆమె అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

కళాకారుడు కాశీరాజు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు


యాదాల కాశీరాజు (ఫైల్)

ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల కళాభిమానులకు సుపరిచితుడైన యాదాల కాశీరాజు (79) శుక్రవారం నరసరావుపేటలోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు. ఆయన 30ఏళ్ల పాటు సంత మాగులూరు ఎన్ఎస్‌పిలో లస్కర్‌గా విధులు నిర్వహించారు. లస్కర్‌గా రైతులకు సేవలు అందించారు. లస్కర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే కళా కారునిగా కొనసాగారు. 2006లో ఉద్యోగ విరమణ చేశారు. కాశయ్యకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవల మోకాళ్ళ శస్త్ర చికిత్స నిమిత్తం ఒంటరిగా హైదరాబాద్ వెళ్లిన ఆయనకు ఆరోగ్యం సహకరించక పోవడంతో తిరిగి ఇంటికి వచ్చి కన్నుమూశారు. ఆయన మృతితో కళా రంగం ఒక ధ్రువతారను కోల్పోయినట్లయ్యిందని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు. ఆయన సత్య హరిచంద్ర, రామాంజనేయ యుద్ధం, వీర బ్రహ్మంగారి నాటకం, బభ్రువాహన, యూదులరాజు, లక్ష్మీ తిరుపతమ్మ చరిత్ర తదితర నాటకాలలో ప్రముఖ పాత్రలు పోషించి ప్రజల మెప్పు పొందారు. ప్రముఖ రంగస్థల కళాకారులు ఎవి సుబ్బారావు, డివి సుబ్బారావు, మిద్దె ఆంజనేయులు, చీమకుర్తి నాగేశ్వరరావుకు సమకాలీకులు. ఆయన మృతి పట్ల కళాకారులు ఆయన నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.


అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆటో వర్కర్ల మనవహారం

ఆటో డ్రైవర్లకు ఉపాధి చూపాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ఆటో డ్రైవర్ల జీవనానికి ముప్పుగా మారిందని కార్మిక శక్తి ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గొలపల పూర్ణచంద్రరావు అన్నారు. ఆటోల ర్యాలీ అనంతరం ఆటో వర్కర్లు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం మాన వహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కొంతమేర మంచిదే అయినప్పటికీ ఆటోలనే నమ్ముకుని ఉపాధి పొందుతున్న ఆటో వర్కర్లకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆటో కార్మికులకు ఉపాధి చూపాలని కోరారు. ఆటో కార్మికులకు భారంగా మారిన ఇన్సూరెన్స్, ఆర్టిఎ చలానాలు రద్దు చేయాలని కోరారు. విపరీతంగా పెరిగిన ఆటో స్పేర్ పార్ట్స్ ధరలపై రాయితీ ఇవ్వాలని, ఆటో కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికలకు ముందు ఆటో కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. చదువుకుని అర్హతలు ఉన్నప్పటికీ ఉద్యోగ అవకాశాలు లేక అనేకమంది యువకులు ఆటోలు ఫైనాన్స్‌లో కొనుగోలు చేసి స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. అలాంటి అర్హులైన ఆటో డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి ఆర్టిసిలో డ్రైవర్లు, కండెక్టర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు తహాశీల్దారు సలీమాకు వినతి పత్రం అందజేశారు.

బీచ్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బీచ్ ఫెస్టివల్‌ను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26, 27, 28 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఫెడ్ లైట్ల మధ్య వాలీబాల్, ఖోఖో, బాక్సింగ్, ఫెన్సింగ్ వంటి క్రీడా పోటీలు భారీ స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ పోటీలను దక్షిణ భారత స్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలా జరపాలని సూచించారు. సూర్యలంక, రామాపురంలో ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం 100 ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల కోసం తెలుగు సినీ రంగం నుంచి కళాకారులను పిలిపిస్తున్నట్లు చెప్పారు. మధ్యలో కొంత సరదాగా కోసం జబర్దస్త్ బందాల ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఈ పోటీలకు సినీ రంగ నటులు, ప్రముఖులు సైతం వస్తున్నారని వివరించారు. మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేయాలన్నారు. తీర ప్రాంతంలో బోట్ల ప్రదర్శన, స్పీడ్ బోట్లు, స్పోర్ట్స్ రైడర్స్, గుర్రాలు, ఒంటెలు ప్రదర్శన ఉంచాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. 350 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్‌ఒ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పర్యటకశాఖ అధికారి నాగిరెడ్డి, ఆర్‌డిఒ గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, కలెక్టరేట్ ఎఒ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

సీనియర్ జర్నలిస్ట్.. వలీసాహెబ్‌కు కన్నీటి వీడ్కోలు

- అంత్యక్రియల్లో పాల్గొన్న సిపిఎం నేతలు
- ప్రజాశక్తి పత్రికా సిబ్బంది
- వివిధ రాజకీయ పార్టీల నేతలు

ప్రజాశక్తి-మార్కాపురం

సీనియర్ పాత్రికేయులు, యర్రగొండపాలెం ప్రజాశక్తి విలేకరి డాక్టర్ షేక్ వలీసాహెబ్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. వలీసాహెబ్ భౌతికాయానికి ముస్లిం శ్మశాన వాటికలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. వలీసాహెబ్ పత్రికా రంగంలో అందించిన సేవలను, సిపిఎంలో కొనసాగుతూ ప్రజలు అండగా నిలిచిన తీరును ఈ సందర్భంగా ప్రజలు చర్చించు కున్నారు.

సిపిఎం నేతల నివాళి

డాక్టర్ వలీసాహెబ్ అంత్యక్రియల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సిపిఎం నాయకులు కంకణాల ఆంజనేయులు, జివి. కొండారెడ్డి బి. రఘురామ్, డికెఎం.రఫి, గుమ్మా బాలనాగయ్య, ఎపి రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ప్రజాశక్తి సిబ్బంది నివాళి

ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు, బ్యూరో ఎస్‌వి. బ్రహ్మం, సర్క్యులేషన్ జిల్లా ఇన్‌చార్జి ఎ.బ్రహ్మయ్య, మార్కాపురం డివిజన్ కో ఆర్డినేటర్ అల్లు వీరారెడ్డి, విలేకరులు వెన్నా శ్రీనివాసరెడ్డి (మార్కాపురం), నర్రా వెంకటేశ్వరరెడ్డి (పొదిలి), పిల్లి బాలనరసయ్య (కొనకనమిట్ల), కంభాలపల్లి చంద్రశేఖరరెడ్డి (పెద్దదోర్నాల) పాల్గొని వలీసాహెబ్ మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు నూకని వెంకటరమణ, షణ్ముఖ వెలుగు పత్రిక ఎడిటర్ రాధాకృష్ణ, పలువులు అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు వలీసాహెబ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వలిసాహెబ్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు. యజ్ఞోపవీతం మాస పత్రిక సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు మల్లిక్ వలీ సాహెబ్ మృతికి సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.


వలీసాహెబ్ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఎం నేతలు,


నివాళులర్పిస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు, తదితరులు

గూడూరి ఎరిక్షన్ బాబు నివాళి

సీనియర్ పాత్రికేయులు, యర్రగొండపాలెం ప్రజాశక్తి విలేకరి డాక్టర్ షేక్ వలి సాహెబ్ మతి విషయం గురించి తెలుసుకున్న టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు వలీసాహెబ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, టిడిపి కూటమి నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

సీనియర్ పాత్రికేయులు వలీసాహెబ్ మృత దేహాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళుల్పరించారు. నివాళులర్పించిన వారిలో డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలపర్తి విజేష్‌రాజ్; కెకెసి రాష్ట్ర చైర్మన్ కైపు వెంకట కృష్ణారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మేడబలిమి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట నరసయ్య తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులు జన్మనిస్తే..

ఉపాధ్యాయులు జీవితం ఇస్తారు

ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

తల్లి దండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయుడు జీవితాన్ని ఇస్తాడని, అలాంటి గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వత్తికి వన్నె తేవాలని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో గురుపూజోత్సవం నిర్వహించారు. జిల్లా విద్యాధికారి ఎ. కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రోణంకి గోపాలకష్ణ, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్‌ఒ బి.చిన ఓబులేసుతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ మాట్లాడుతూ సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేన్నారు. అలాంటి గురువులు సమాజాభివద్ధిలో కీలక భూమిక కావాలన్నారు ఉన్నత విలువలు కలిగిన భావిపౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని తెలిపారు. సాధారణ ఉపాధ్యాయుడి స్థాయి నుంచి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటున్నామన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్. విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ గతిని మార్చేందుకు విద్యే సరైన ఆయుధమని తెలిపారు. గొప్ప మేధావిగా అంబేద్కర్ ఎదగడంలోనూ, గొప్ప పోరాట యోధునిగా అలెగ్జాండర్ నిలవడంలోనూ వారి గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. తన తండ్రి బి.ఎన్. దానం కూడా లెక్చరర్ గా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యం వెలికి తీయగల సామర్థ్యంఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. ఉపాధ్యాయులతో మంచి సమాజం సాధ్యమని తెలిపారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వికాసం వెనుక గురువు ఉంటారని తెలిపారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.పాఠశాలల అభివద్ధిలో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన 10 మంది హెడ్ మాస్టర్లు, 20మంది స్కూల్ అసిస్టెంట్లు, 23 మంది సెకండరి గ్రేడ్ టీచర్లు కలిపి మొత్తం 53 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన నత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ చంద్రమౌళేశ్వరరావు,డిసిఇబి సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, మార్కాపురం డిప్యూటీ డిఇఒ, ఎంఇఒ, టి. కిషోర్ బాబు, నాగేంద్రవదన్, రమణయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేసీ గోపాల కృష్ణ


మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్

7న అట్రాసిటీ బాధితులతో..

న్యాయవాదుల సమావేశం

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో దళిత, గిరిజనులపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు, అత్యాచారాల నేపథ్యంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో ఈనెల 7న ఒంగోలు ఎల్‌బిజి భవనంలో అట్రాసిటీ బాధితులతో న్యాయవాదుల విచారణ కార్యక్రమం చేపట్టినట్లు కెవిపిఎస్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, వి. మోజేష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు చట్టాలపై అవగాహన లేక కేసులు మధ్యలోనే నిలిచిపోవడం ఆందోళనకరమని తెలిపారు. బాధితులకు న్యాయపరమైన దిశానిర్దేశం అవసరమని సంఘం గుర్తించిందన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్ సిఆర్ బి) తాజా నివేదిక ప్రకారం రోజుకు 77 కేసులు, 80 హత్యలు నమోదవుతున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే 28 శాతం పెరిగాయనిగుర్తుచేశారు. అనేక సార్లు 41 సిఆర్‌పిసి కింద స్టేషన్ బెయిల్ ఇవ్వడం, మరికొన్ని కేసుల్లో పోలీసులు స్వయంగా ముద్దాయిలుగా మారడం, పంచనామాల్లో రెవెన్యూ అధికారులను పక్కన పెట్టి అక్రమాలకు పాల్పడం వల్ల బాధితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో బాధితులు తమ కేసులను న్యాయవాదుల ముందుంచి చట్టపరమైన మార్గదర్శనం పొందడం అత్యవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితుల కేసు పూర్వపరాలను న్యాయ వాదులు పరిశీలించి, సరైన సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9490300876, 9391591731, 9490300368 సెల్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.